

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 16-11-2025 | సంపుటి - 25 | సంచిక -181 | రూ : 4 | పేజీలు: 8

## ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్

### కరేబియన్ దీవులు కేంద్రంగా కొత్త సినిమాల పైరసీ

- నెల రోజులుగా ఆమ్‌స్టర్‌డామ్‌లో పాగా
- కూకట్‌పల్లిలో చిక్కిన నిందితుడు
- అపార్టుమెంట్‌లో రూ.3 కోట్ల నగదు, వందల హార్డ్ డిస్క్‌ల గుర్తింపు?

2లో



ఇమ్మడి రవి




## ఇక 'ఫ్యాన్సీ'గా రాబడి!

- ప్రత్యేక నంబర్ల రుసుం భారీగా పెంపు
- 9999కి రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షలకు..
- తుది నోటిఫికేషన్ విడుదల చేసిన రవాణా శాఖ

హైదరాబాద్: వాహనాలకు ప్రత్యేక (ఫ్యాన్సీ) నంబర్లు రిజర్వు చేసుకునే యజమానులకు రవాణా శాఖ షాక్ ఇచ్చింది. నంబర్లకు అనుగుణంగా రుసుంలను భారీగా పెంచింది. ఇప్పటివరకు రూ.50 వేలుగా ఉన్న 9999 నంబరు రిజర్వేషన్ ఫీజును ఏకంగా రూ.1.50 లక్షలకు పెంచింది. ప్రస్తుతం 1, 9 నంబర్లకు రూ.50 వేలు ఉండగా... ఇకపై రూ.లక్ష చెల్లించాల్సి వస్తుంది. 6666 నంబరుకు గతంలో రూ.30 వేలు ఉంటే.. ఇప్పుడు రూ.లక్షకు పెంచారు. 'మోటారు వెహికిల్స్ రూల్స్ 1989'లోని నిబంధన 81కు సవరణ చేస్తూ రవాణా శాఖ శనివారం జీవో 77 జారీ చేసింది. గతంలో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు రాకపోవడంతో ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రత్యేక నంబర్లకు చెల్లించాల్సిన కొత్త రేట్లను అందులో వెల్లడించింది.

తరువాయి 2లో

## జూబ్లీహిల్స్‌లో గెలిచిన నవీన్ యాదవ్‌ను వారికి పరిచయం చేశాను

- నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలతో కలిసి అగ్రనేతలను కలిసిన రేవంత్ రెడ్డి
- ఖర్గే, రాహుల్ గాంధీలకు నవీన్ యాదవ్‌ను పరిచయం చేసిన రేవంత్ రెడ్డి

2లో



## తెలంగాణలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు




2లో

- తనిఖీల్లో రూ. 2.51 లక్షలు లెక్కలు చూపని నగదు స్వాధీనం
- 29 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లో ఉంచుకున్న అధికారులు
- పలు కార్యాలయాల్లో పనిచేయని సీసీటీవీ కెమెరాలు

## ఢిల్లీ కారు పేలుడు..

### ఇంటి బాట పట్టిన అల్ ఫలా విశ్వవిద్యాలయం విద్యార్థులు




2లో

- పిల్లల చదువులపై తల్లిదండ్రుల ఆందోళన
- విశ్వవిద్యాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్న దర్యాప్తు బృందాలు
- అనుమానిత విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్న సిబ్బంది

### కులతత్వ విషం, ముస్లింలీగ్‌మావోయిస్టు కాంగ్రెస్‌ను

## ప్రజలు తిరస్కరించారు



2లో

- దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
- మాజీ ప్రధానులతో పని చేసిన కాంగ్రెస్ సీనియర్లు రాహుల్ గాంధీ తీరుతో అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్య
- కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని మరోసారి రుజువైందన్న మోదీ

# ఢిల్లీలో రేవంత్ రెడ్డిని కలిసిన విన్ గ్రూప్ ఆసియా సీఈవో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.

## ఈ జాకెట్ ఎక్కడ తయారైంది? ... తన ప్రశ్నకు తానే సమాధానం చెప్పిన మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. తాను ధరించిన ఒక కొత్త జాకెట్‌కు సంబంధించి నెటిజన్లకు ఒక ప్రశ్న సంధించి, చివరికి ఆ ప్రశ్నకు తానే సమాధానం చెప్పి అందరి దృష్టినీ ఆకర్షించారు. ఈ సంఘటన ద్వారా ఆయన ఏపీ చేనేత వస్త్రాలకు వినూత్నంగా ప్రచారం కల్పించారు. వివరాల్లోకి వెళితే, విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు 2025లో పాల్గొన్న సందర్భంగా లోకేశ్ ఒక ప్రత్యేకమైన జాకెట్ ధరించారు. ఆ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ, "నా కొత్త జాకెట్ ఎలా ఉంది? ఇది దేనితో తయారు చేశారో ఊహించగలరా? సరైన సమాధానం చెప్పిన వారికి సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఉంటుంది" అంటూ #GuessAndWin హ్యాష్‌ట్యాగ్‌తో ఒక పోస్ట్ పెట్టారు. దీనిపై నెటిజన్ల నుంచి రకరకాల సమాధానాలు వచ్చాయి. అయితే, ఆ తర్వాత కొద్దిసేపటికే లోకేశ్ మరో పోస్ట్ చేశారు. ఈసారి సర్‌ప్రైజ్ బహుమతి ఎవరికీ దక్కలేదని పేర్కొన్నారు. ఆ జాకెట్ మిలాన్ లేదా ముంబైలో తయారైంది కాదని, తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, పులగుర్త అనే ఒక చిన్న గ్రామంలో స్థానిక కళాకారులు చేతితో నేసినదని వెల్లడించారు. స్థానిక ఖాదీ, మల్ వస్త్రాల కలయికతో దీన్ని రూపొందించారని వివరించారు. ఈ పోస్ట్ ద్వారా #GoLocal, #AndhraHandlooms అంటూ స్థానిక ఉత్పత్తుల గొప్పతనాన్ని చాటిచెప్పారు.

## జూబ్లీహిల్స్‌లో గెలిచిన నవీన్ యాదవ్‌ను వారికి పరిచయం చేశాను

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నవీన్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి పరిచయం చేసినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలతో కలిసి రాహుల్ గాంధీని కలిశారు. అనంతరం ఆయన 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని ట్వీట్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో ఢిల్లీలో రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్‌ను రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. రాహుల్ గాంధీని కలిసిన అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా కలిసినట్లు రేవంత్ రెడ్డి మరో ట్వీట్‌లో వెల్లడించారు. ఖర్గేను, రాహుల్ గాంధీని కలిసిన సమయంలో నవీన్ యాదవ్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, ఖర్గేలు ఉప ఎన్నికలో విజయం సాధించిన నవీన్ యాదవ్‌ను అభినందించారు.

## కులతత్వ విషం, ముస్లింలీగ్‌మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు

కులతత్వ విషాన్ని చిమ్మేవారిని, ముస్లిం లీగ్‌మావోయిస్టు భావజాలం కలిగిన వారిని బీహార్ ప్రజలు తిరస్కరించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సూరత్‌లో స్థిరపడిన బీహారీలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారని ఆయన అన్నారు. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పనిచేసిన కాంగ్రెస్ జాతీయ నాయకులు కూడా రాహుల్ గాంధీ వ్యవహారశైలితో తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు, కార్యకర్తలకు కూడా పరాజయం గురించి వివరించే పరిస్థితి ఆ పార్టీలో లేదని ఆయన విమర్శించారు. ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిందించే సులభ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకుందని ఆయన అన్నారు. కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని బీహార్ ఎన్నికలు మరోసారి రుజువు చేశాయని ఆయన అన్నారు. దళితులు అధికంగా ఉండే 38 స్థానాల్లో ఎన్డీయే 34 స్థానాలను గెలుచుకుందని ఆయన తెలిపారు.

## ఢిల్లీ కారు పేలుడు.. ఇంటి బాట పట్టిన అల్ ఫలా విశ్వవిద్యాలయం విద్యార్థులు

ఢిల్లీ కారు పేలుడు ఘటనకు సంబంధించిన దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ ఉగ్ర కుట్రకు అల్ ఫలా విశ్వవిద్యాలయం కేంద్ర బిందువుగా ఉండటం, ఇద్దరు వైద్యులను అరెస్టు చేయడంతో ఆ విశ్వవిద్యాలయంపై నిఘా మరింత పెరిగింది. అరెస్టైన ఇద్దరు వైద్యులు ఉగ్రవాది ఉమర్ నబీకి స్నేహితులుగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. దీంతో క్యాంపస్‌లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం విద్యార్థులు స్వస్థలాలకు వెళ్ళిపోతున్నారు. మరోవైపు తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల గురించి ఆందోళన చెందుతున్నారు. అల్ ఫలా విశ్వవిద్యాలయంలో విచారణ వేగంగా కొనసాగుతోంది. దర్యాప్తు బృందాలు సిబ్బందిని ప్రశ్నిస్తూ, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అనుమానిత విద్యార్థుల ధృవీకరణ పత్రాలను కూడా పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోతుండటంతో తరగతుల కొనసాగింపుపై అనిశ్చితి నెలకొంది.

## తెలంగాణలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## ఇక 'ఫ్యాన్సీ'గా రాబడి!

హైదరాబాద్: వాహనాలకు ప్రత్యేక (ఫ్యాన్సీ) నంబర్లు రిజర్వు చేసుకునే యజమానులకు రవాణా శాఖ షాక్ ఇచ్చింది. నంబర్లకు అనుగుణంగా రుసుంలను భారీగా పెంచింది. ఇప్పటివరకు రూ.50 వేలుగా ఉన్న 9999 నంబరు రిజర్వేషన్ ఫీజును ఏకంగా రూ.1.50 లక్షలకు పెంచింది. ప్రస్తుతం 1, 9 నంబర్లకు రూ.50 వేలు ఉండగా... ఇకపై రూ.లక్ష చెల్లించాల్సి వస్తుంది. 6666 నంబరుకు గతంలో రూ.30 వేలు ఉంటే.. ఇప్పుడు రూ.లక్షకు పెంచారు. 'మోటారు వెహికిల్స్ రూల్స్ 1989'లోని నిబంధన 81కు సవరణ చేస్తూ రవాణా శాఖ శనివారం జీవో 77 జారీ చేసింది. గతంలో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు రాకపోవడంతో ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రత్యేక నంబర్లకు చెల్లించాల్సిన కొత్తరేట్లను అందులో వెల్లడించింది.

**ప్రత్యేక నంబర్లకు దరఖాస్తు విధానం**

* ప్రత్యేక నంబర్లకు దరఖాస్తులను ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వీకరిస్తారు.
* వాహన యజమానులు ఆన్‌లైన్‌లో www.transport.telangana.gov.in పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి.
* ఒకే నంబరుకు ఒకరి కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినపుడు మధ్యాహ్నం 24 గంటల వరకు ఆన్‌లైన్ బిడ్డింగ్ (వేలం) ఉంటుంది. బిడ్డింగ్‌లో అత్యధిక మొత్తాన్ని ఆఫర్ చేసిన వారికి ఆ నంబరు కేటాయిస్తారు.
* వేలంలో పాల్గొంటే 10% మినహాయింపు: బిడ్డింగ్‌లో గెలవని వారికి రిజర్వేషన్ రుసుంలో 10% మినహాయించుకుంటారు. నంబరు కేటాయించాలంటే వాహనాన్ని చూపించాల్సి ఉంటుంది. వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ప్రత్యేక నంబరు కేటాయిస్తారు. అనంతరం 15 రోజుల్లోగా వాహనాన్ని చూపించకుంటే ప్రత్యేక నంబరు రిజర్వేషన్ రద్దవుతుందని రవాణా శాఖ స్పష్టం చేసింది.

*** పెరిగిన రేట్లు... ప్రధాన కేటగిరీలు కొత్త రూల్ ప్రకారం..**

* 9999 నంబరుకు: రూ.1,50,000
* 1, 9, 6666 నంబర్లకు: రూ.1,00,000
* 99, 999, 3333, 4444, 5555, 7777లకు: రూ.50,000
* 5, 6, 7, 123, 333, 1234, 2727, 3456, 6789, 8888 నంబర్లకు: రూ.40,000
* 3, 111, 234, 5678, 1818, 1999 నంబర్లకు: రూ.30,000
* 2, 4, 8, 77, 786, 1233, 4567, 4777 వంటి నంబర్లకు: రూ.20,000
* ఇతర నంబర్లకు (కార్లు, ఇతర వాహనాలు): రూ.6 వేలు
* ఇతర నంబర్లకు (ద్విచక్ర వాహనాలు): రూ.3,000

## 5 బిలియన్ డాలర్ల దావా వేస్తా : బీబీసీకి ట్రంప్ మరో షాక్



అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంతో బీబీసీ చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకుగాను ఆ సంస్థపై 5 బిలియన్ డాలర్ల దావా వేస్తానని ట్రంప్ మీడియా సంస్థను హెచ్చరించారు. కాగా బీబీసీ తన చర్యలతో ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని ఆయన న్యాయబృందం ఇప్పటికే మీడియా సంస్థకు లేఖ రాసింది. దీనిపై క్షమాపణలు చెప్పిన మీడియా సంస్థ ట్రంప్ డిమాండు చేసిన బిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో ఆ సంస్థపై దావా తప్పదంటూ అమెరికా అధ్యక్షుడు మరోసారి హెచ్చరించారు. వచ్చే వారంలో బీబీసీపై 1 బిలియన్ డాలర్ల నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు కోర్టులో దావా వేయనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ సమస్య గురించి బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చించనున్నట్లు తెలిపారు. 2021 జనవరి 6వ తేదీన వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా ట్రంప్ సుమారు గంట పాటు ప్రసంగించారు. దీనిని తన పనోరమ డాక్యుమెంటరీలో బీబీసీ తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసింది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అటు ట్రంప్ రాజకీయంగా ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వ నిధులతో నడిచే బీబీసీకి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది. దీనిపై మీడియా సంస్థ క్షమాపణలు చెప్పినా బిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇవ్వాల్సిందిగా ట్రంప్ లేఖ రాశారు. అమెరికా అధ్యక్షుడి ప్రసంగాన్ని సవరించినందుకు తాను, బీబీసీ సంస్థ చింతిస్తున్నట్లు ఛైర్మన్ సమీర్ షా శ్వేతసౌధానికి తిరిగి వ్యక్తిగత లేఖ పంపారు. అయితే ట్రంప్ డిమాండు చేసిన బిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇచ్చేందుకు మాత్రం నిరాకరించినట్లు సంస్థ వెల్లడించింది. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా హెచ్చరికలు చేశారు.

## విమాన ప్రమాదంలో మృతి.. రూ.317 కోట్ల పరిహారం

బోయింగ్ విమాన ప్రమాద ఘటనలో ఓ భారతీయ కుటుంబానికి కోర్టులో ఊరట లభించింది. 35.85 మిలియన్ డాలర్లు (రూ.317 కోట్లు) చెల్లించాలని విమాన తయారీ సంస్థను షికాగోలోని ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఆరేళ్లపాటు కొనసాగిన ఈ న్యాయ పోరాటంలో చివరకు విజయం దక్కింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. 2019లో ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ విమానం ప్రమాదానికి గురైంది. ఆ ఘటనలో భారతీయ పౌరురాలైన శిఖాగార్గ్ మరణించారు. అప్పుడు ఐరాసలో కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న ఆమె.. యూఎన్ ఎన్విరాన్‌మెంట్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనేందుకు నైరోబీకి వెళ్తున్నారు. ఆ సమయంలో ఆమె పీహెచ్‌డీ చేస్తున్నారు. భారతీయ సంప్రదాయం అంటే మక్కువ చూపే శిఖ.. చీరకట్టులో విమానం ఎక్కారని ఆ రోజుల్ని కుటుంబసభ్యులు గుర్తుచేసుకున్నారు. ఆ విమానం ఇథియోపియాలోని బోలె అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే కూలిపోయింది. దాంతో 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మార్చిలో ఈ ఘటన జరగ్గా దానికి ఐదు నెలల ముందే ఇండోనేసియాలో మరో విమానం ప్రమాదానికి గురైంది. ఈ రెండు ఘటనల్లో కలిపి సుమారు 340 మంది మృతి చెందారు. వీటికి సంబంధించిన కేసుల్లో పరిహారం ఇచ్చి, చాలావరకు కేసుల్ని బోయింగ్ పరిష్కరించుకుంది. అయితే.. ప్రమాదానికి గురైన విమానం మోడల్ డిజైన్‌లో పలు లోపాలు ఉన్నాయని, అలాగే ప్రమాదాల గురించి ప్రజలను హెచ్చరించడంలో విఫలమైందని శిఖ కుటుంబం దావా వేసింది. కోర్టుల్లో ఇలాంటి దావాలు మరికొన్ని దాఖలయ్యాయి. వీటిలో శిఖ కుటుంబం వేసిన దావాపై తీర్పు వెలువడింది. పరిహారంతో పాటు అన్ని ఖర్చులు కలిపి ఆమె కుటుంబానికి 35.85 మిలియన్ డాలర్లు చెల్లించాలని షికాగోలోని ఫెడరల్ జ్యూరీ ఈ వారం తీర్పు ఇచ్చింది. ఈ రెండు వరుస ప్రమాదాల తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న 737 మ్యాక్స్ విమానాల కార్యకలాపాలను నిలిపివేశారు. 2020 డిసెంబర్‌లో మళ్లీ ఆ కార్యకలాపాలను ప్రారంభించారు. ఇక, ఈ ఏడాది జూన్‌లో బోయింగ్ 787 (డ్రీమ్‌లైనర్) అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకేఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 241 మంది మృతి చెందారు. ఇక, ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అందులోని పలువురు చనిపోయారు.

## ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్

హైదరాబాద్: కొత్త సినిమాలు, ఓటీటీ వేదికల్లోని కంటెంట్‌ను పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ప్రధాన నిందితుడు ఎట్టకేలకు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు చిక్కాడు. ఐ బొమ్మ, బప్పం, ఐ విన్, బప్పం టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు రూపొందించి ఏడెనిమిదేళ్లుగా పైరసీ సినిమాలు, వెబ్‌సిరీస్‌లకు వేదికగా మార్చిన ఇమ్మడి రవి(40)ని శనివారం కూకట్‌పల్లిలో అరెస్ట్ చేశారు. ఇతడు నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌లో రూ.3 కోట్ల నగదు, వందల కొద్దీ హార్డ్ డిస్క్‌లు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లను గుర్తించినట్టు సమాచారం. నిందితుడిని బషీర్‌బాగ్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్)కు తరలించి కీలక సమాచారం సేకరించారు. అనంతరం నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

సర్వర్లను హ్యాక్ చేసి..

ఏపీలోని విశాఖపట్నం నివాసి ఇమ్మడి రవి ఉన్నత విద్యావంతుడు. సాంకేతిక అంశాలపై మంచి పట్టు సంపాదించాడు. ప్రపంచంలో ఎలాంటి సర్వర్ అయినా, ఎంత భద్రత ఉన్నా హ్యాక్ చేయటంలో దిట్ట. పైరసీ వైపు మళ్లిన అతడు కొత్త సినిమాలు భద్రపరిచే క్లౌడ్‌ఫ్లేర్, ఓటీటీ వేదికల సర్వర్లను తేలికగా హ్యాక్ చేసి హెచ్‌డీ క్వాలిటీతో సినిమాలు, వెబ్‌సిరీస్‌లను డౌన్‌లోడ్ చేసేవాడు. వాటిని కరేబియన్ దీవులు కేంద్రంగా ఉన్న సర్వర్లలో నిక్షిప్తం చేసి వెబ్‌సైట్ల ద్వారా ఉచితంగా వీక్షించే అవకాశం కల్పించాడు. తెలుగు సినిమాలు, వెబ్‌సిరీస్‌లతోపాటు కన్నడ, తమిళం, హిందీ, మలయాళం తదితర భాషలకు సంబంధించి తెలుగు డబ్బింగ్‌తో విడుదలైన వాటిని ఐ బొమ్మ, బప్పంలో ఉంచాడు. తానెవరో తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు. 'నా వద్ద కోట్ల మంది డేటా ఉంది. ఈ వెబ్‌సైట్ మీద ఫోకస్ చేయటం ఆపండి' అంటూ గతంలో అతడు పోలీసులకు సవాల్ విసిరినట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖ ఆ మధ్య చక్కర్లు కొట్టింది.

*** ఆమ్‌స్టర్‌డామ్ నుంచి వచ్చి చిక్కి..**

ఈ ఏడాది విడుదలైన పలు తెలుగు సినిమాలు పైరసీ బారిన పడడంతో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విభాగంలోని యాంటీ వీడియో పైరసీ సెల్ ఆగస్టు 30న నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఐబొమ్మ వంటి 65 మిర్రర్ వెబ్‌సైట్లు వేదికగా పలు సినిమాలు పైరసీ జరుగుతున్నట్టు పేర్కొంది. ఈ వెబ్‌సైట్లను ప్రతి నెలా 37 లక్షల మంది చూస్తున్నట్టు నిర్ధారించారు.

## ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తా

*** మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి): ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం మహావీర్ ఇంటర్నేషనల్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ద్వారా సీడీకె గ్లోబల్ ఇన్వెస్టర్స్ వారి సహకారంతో సుభాష్ నగర్ డివిజన్, సూరారం కాలనీ, మరాఠీ బస్తీలోని ఎంపీపీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు బడి పిల్లలకు స్కూల్ బ్యాగ్ తో పాటు, నోట్ బుక్ పెన్సిల్లు కంపస్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు డివిజన్ లోని దాతల సహకారం తో ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గతంలో గ్లాండ్ ఫార్మా కంపెనీ సహకారం తో సూరారం కాలనీలో ఉన్నత పాఠశాల లో తరగతి గదుల నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. అన్ని దానాలలో విద్యధానం గొప్పది అని నమ్ముతాను కావున విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విషయంలో సహకరిగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, చారిటబుల్ చైర్మన్ వీణ జెన్, స్కూల్స్ వింగ్ ఇన్చార్జ్ రేష్మ సంచిట్టి, పాఠశాల హెడ్ మినిస్ట్రేస్ సంగీత, టీచర్లు గాయత్రీ దేవి, శిరీష, నాగమణి , డివిజన్ మహిళా ప్రెసిడెంట్ మంగ, వరలక్ష్మి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తాళ్లసింగారం గ్రామానికి చెందిన మట్టపల్లి యాదయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ యాదయ్య శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, బొంగు లక్ష్మయ్య గ్రామ పెద్దలు దొనకొండ శీను, మట్టపల్లి యాదగిరి, నాగిళ్ల భూపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

*** తూఫ్రాన్ పేటలో రోడ్డు పనులకు శంకుస్థాపన**

*** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామం గ్రీన్ స్టార్ కాలనీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ లు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పట్టణాలను, గ్రామాలను సమానంగా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ముందుందన్నారు. అందులో భాగంగానే ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి ముత్యాల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిమ్ముల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ ఏనుగు మాధవ రెడ్డి, ముప్ప జంగారెడ్డి, గంధం ఆంజనేయులు, వర్కురి యాదయ్య, మునుకుంట్ల నర్సింహా, చక్రం మల్లేష్, ముద్దంగుల యాదయ్య, దండుగుల వెంకటేష్, పరిధం శేఖర్, వర్కురి జంగయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు చిర్కూరి రంగారెడ్డి, బెల్లి నర్సింహా, ఏర్పుల రామలింగయ్య, గంధం శంకర్, వర్కురి బాలరాజ్, ఏనుగు వెంకట్ రెడ్డి, గణేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ ఆరో రోజు నిర్వహించారు. శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప స్వామి మలాదారులకు బైరెడ్డి పద్మావతి కుమారుడు బైరెడ్డి రాజేంద్రప్రసాద్ రెడ్డి శునివారం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అన్న ప్రసాద దాతలు మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులకు ప్రసాద వితరణ నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతమని, తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అన్న ప్రసాద దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష మాలదారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ నిర్వాహకులు తొర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్యం నాగరాజు గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందోజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, బందారపు శివగౌడ్, చెరుకు చైతన్య, తొర్పునూరి సాయి, తొర్పునూరి సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడిగా పనగట్ల చక్రపాణి గౌడ్

ప్రజాస్ఫూర్తి, కాప్రా : తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చెల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడిగా పనగట్ల చక్రపాణి గౌడ్ శనివారం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్ ని కూడా మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకానికి పార్టీ నాయకత్వం చూపిన నమ్మకానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మల్లన్న, జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చక్రపాణి గౌడ్ ని అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శి లక్కాకుల సంజీవని అభినందించారు. పార్టీ విస్తరణకు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. జిల్లా స్థాయిలో పార్టీ క్యాడర్ని మరింత క్రమబద్ధీకరించి, స్థానిక సమస్యలపై ప్రజలకు చేరుకునే విధానాన్ని బలోపేతం చేసేందుకు సమన్వయంతో పని చేయాలని మల్లన్న సూచించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత శక్తివంతం చేసే దిశగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామం నుంచి జిల్లా వరకు పార్టీ తాత్వికతను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కాకుల సంజీవ, పార్టీ నాయకులు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, బి. లింగం యాదవ్, మచ్చ పాండు గౌడ్, జి. క్రిష్ణ కుమార్, కాసుల ఆంజనేయులు గౌడ్, పులిపాటి శ్రీనివాస్, ఆర్. నర్సింగ్ రావు, కె. సతీశ్ కుమార్, బి. నాగరాజు, టి.కొటయ్య , జి.శంకర్ తదితరులు ఉన్నారు. కొత్త జిల్లా అధ్యక్షుడు చక్రపాణి గౌడ్ సమన్వయం, సేవాభావం, కార్యాచరణలో పారదర్శకతతో జిల్లాలో విస్తృతంగా పార్టీ కార్యకలాపాలను చేపడతారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**: గంగాదేవి సైదులు**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం, ఎస్ లింగోటం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు సిపిఎం గ్రామీణ స్థానిక సర్వేలో భాగంగా కుంట్లగూడెం గ్రామంలో శనివారం పర్యటించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా గంగాదేవి సైదులు మాట్లాడుతూ కుంట్లగూడెం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, సీట్ లైట్లు ఇతర గ్రామ పంచాయితీ ఎస్ లింగోటం గ్రామ పరిధిలో ఉన్న కెమికల్ కంపెనీల వల్ల భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై నీళ్ల సమస్యలు గ్రామంలో సర్వే చేసి గుర్తించామన్నారు. స్థానిక సమస్యలు వలిగొండ రోడ్డు, కుంట్ల గూడెం గ్రామం నుంచి సింగరాయి చెరువు, మందోళ్ళగూడెం, తూర్పుగూడెం, ఎంజీఎం చౌటుప్పల రోడ్డు వరకు బీటీ రోడ్డు గుంతల మయంగా మరి నా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలని, గ్రామంలో దోమల సమస్యతో ప్రజలు డెంగ్యూ, మలేరియా రోగాలకు గురవుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు (కంచర్ల) షావుకారి రాజు, శాఖ కార్యదర్శి కంచర్ల రాజు, గంగాదేవి లింగస్వామి, ఎడ్ల కనకయ్య, కంచర్ల శంకర్, గంగాదేవి రాజు, కంచర్ల దినేష్, ఎడ్ల స్వామి, కానుగు ఎల్లమ్మ, కంచర్ల అనుప్రియ, కంచర్ల అక్షయ, పార్టీ సభ్యులు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇంట్లో వ్యాపించిన మంటలు



ప్రజా స్ఫూర్తి, ఇల్లందు: పూజ గదిలో వెలిగించిన దీపం కారణంగా ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు వ్యాపించాయి. ఈ ఘటన ఇల్లందు పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని ఆడెపు లక్ష్మి కాంతమ్మ.. తన ఇంట్లోని పూజ గదిలో దీపం వెలిగించి వ్యక్తిగత పనుల నిమిత్తం బయటకు వెళ్లింది. ప్రమాదవశాత్తు దీపాలు ఇంట్లోని వస్తువులకు అంటుకుని మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.75వేలు విలువ చేసే వస్తువులు దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన బద్ధి జయసింహా రెడ్డి (65) అనే రైతు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. శనివారం ఉదయం పొలం పనుల గురించి పొలం వద్దకు వెళ్లి పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బోర్ మోటార్ వైర్ ద్వారా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు బద్ధి భానుచందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఎస్ఐ సిహెచ్.గణేష్ తెలిపారు.

## చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం

*** చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పత్తి రైతులకు తేమశాతం 7నుంచి 12శాతం వరకు పెంచవలెనని, మార్కెట్ కమిటీ కమర్షియల్ కాంప్లెక్స్ మడిగె అద్దె ప్రభుత్వం ఫిక్స్ చేసిన అద్దె కన్నా తక్కువ చేయుట కొరకు మార్కెటింగ్ శాఖ కమిషనర్ కు లేఖ వ్రాయడానికి తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చప్పిడి సంజీవరెడ్డి, చిమ్ముల వెంకట్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకటేశం, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఖాన్, కాటెపల్లి నవీన్ గౌడ్, కరెంటోతు శంకర్ నాయక్, బోయ వెంకటేశం, వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రఘుమా రెడ్డి, మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదీవాసి ప్రజల సంక్షేమం, అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

*** అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: చర్ల మండలంలోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బక్కచింతలపాడు, కిష్టారంపాడు, వీరాపురం, రాళ్ళపురం, తిమ్మిరిగూడెం, కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరిగూడెంలో శనివారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఓఎస్డి నరేందర్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఈ ఆరు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 250 కుటుంబాలతో సమావేశమయ్యారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల ప్రజలకు నెస్లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదివాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లె కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# రాందేవ్‌రావు హాస్పిటల్ కి తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్



కూకట్ పల్లి , (ప్రజాస్ఫూర్తి) : సమాజానికి అంకితభావంతో, సేవాభావంతో వైద్య సేవలు అందిస్తే గుర్తింపు స్వయంగా వచ్చి చేరుతుందని రాందేవ్‌రావు హాస్పిటల్ మరోసారి నిరూపించింది. ఇష్టా మీడియా వారు నిర్వహించిన తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ - 2025 లో ఈ ఆసుపత్రి గౌరవ ప్రదంగా ఉత్తమ ఆసుపత్రి అవార్డు అందుకోవడం విశేషం.అదే వేడుకలో ఆసుపత్రిలో సేవలందిస్తున్న ఏడు మంది వైద్యులకు బెస్ట్ డాక్టర్ అవార్డులు ప్రదానం కావడం రాందేవ్‌రావు హాస్పిటల్‌కి మరొక గర్వకారణం.ఈ ప్రతిష్టాత్మక మెగా ఈవెంట్ శనివారం మాయా లగ్జరీ కన్వెన్షన్ హాల్‌లో అత్యంత శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ, మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్, సినీ నటుడు ప్రియదర్శన్ హాజరై ఆర్ హెచ్ మెడికల్ డైరెక్టర్ డా. కె. కమలాకర్, గైనెకాలజీ హెచ్ఓడి డా. చాయాదేవి, సీనియర్ గైనెకాలజిస్ట్ డా. ఎల్. ప్రమోదిని, సీఈఓ డా. ఎన్. యోబు, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డా. ఎన్. రాజీవ్ వర్మ, మెడికల్ ఆఫీసర్ డా. ఏ. సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ డా. పి. సున్నిత్ లకు అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకోవడం పట్ల అందరు వైద్యులు తమ ఆనందాన్ని , కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో లంగ్స్ అఫ్ కూకట్ పల్లి గా పేరుగాంచిన రాందేవ్‌రావు హాస్పిటల్, ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని గెలుచుకుంది. ఈ విశ్వాసమే ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు హేతువు.ఈ సందర్భంగా సీఈఓ డా. ఎన్. యోబు మాట్లాడుతూ ఇష్టా మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ, అవార్డు అందుకున్న ప్రతి వైద్యునికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులు ప్రాంత స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి

* **వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : విద్యార్థులు ప్రాంత స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. వివేకానందనగర్ లోని భాష్యం స్కూల్‌లో ఇంట్రా జోన్స్ స్పోర్ట్స్ మీట్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రోజా దేవి హాజరై ప్రారంభించారు. వి.వి.నగర్, బోయిగూడ, బికనెర్లు, జి.వి.హెచ్. ఎస్, ఎన్.టి.ఆర్. నగర్, దుర్గానగర్ బాష్యం శాఖల విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్పొరేటర్ రోజా దేవి జోయింట్ డ్రిల్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం పెరుగుదల కోసం క్రీడల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమాన్ని వి.వి.ఎన్ ప్రిన్సిపాల్, డ్రిల్లింగ్ మాస్టర్, ఎన్ఆర్ఆర్ నగర్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు కబడ్డీ, క్రికెట్, త్రోబాల్, వాలీబాల్, చెస్ తదితర క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. భవిష్యత్తులో ఇంకా మంచి విజయాలు సాధించాలని కార్పొరేటర్ రోజా దేవి విద్యార్థులను ప్రోత్సహించారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

* **జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఇల్లందు కోర్ట్ ఏరియాలో గల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణ నందు శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీ పడతగిన పోలీస్ కేసులు, మనోవర్తి, గృహహింస , చెక్ బౌన్స్ , సివిల్ కేసులు రాజీ చేసుకోవాలని తద్వారా ఎంతో విలువైన కాలాన్ని డబ్బు వృధా కాకుండా ఆదా చేసుకోవచ్చు అని లోక్ అదాలత్ రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లేనని పై కోర్టుకు వెళ్లి అప్పిల్ చేసుకునే అవకాశం ఉండదని తెలిపినారు. కనుక కక్షిదారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె .ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్ , న్యాయవాదులు .దంతాల ఆనంద్, పి .బాలకృష్ణ, పి .అనిల్ కుమార్, బి రవి కుమార్ నాయక్, ఏ .భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో గబ్బర్ సింగ్ టీం సందడి...

* **జోగిపేటలో ఓ టీపాయింట్ టీ తాగిన గబ్బర్ సింగ్ టీం..**
* **వారిని చూసి పెద్ద ఎత్తున వారి వద్దకు చేరుకున్న అభిమానులు**
* **సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు ఎగబడిన యువకులు**




అందోలు, ప్రజాస్ఫూర్తి:గబ్బర్ సింగ్ సినిమా అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది పోలిస్టేషన్ లో హీరో పవన్ కళ్యాణ్, విలన్ సభ్యులతో కలిసి ఆడిన అంత్యాక్షరీ ఆట అందరినీ ఆకట్టుకుంది. అప్పటినుండి వారికి గబ్బర్ సింగ్ టీం అనే గుర్తింపు లభించింది. శనివారం చముండేశ్వరి ఆలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి తిరుమల ఫ్యామిలీ రెస్టారెంట్ హోటల్ ప్రారంభోత్సవంలో గబ్బర్ సింగ్ టీం సభ్యులు పాల్గొని సందడి చేశారు. అనంతరం తిరిగి జోగిపేట మీదుగా హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో జోగిపేట లోని ఓ టీ పాయింట్ వద్ద ఆగి టీ తాగారు. అటువైపుగా వెళ్లేవారు వారిని చూసి టీ హోటల్ వద్దకు చేరుకుని వారితో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు ఎగబడడంతో అక్కడా సందడి వాతావరణం నెలకొంది. మహిళలు కూడా వారితో ఫోటోలు దిగెందుకు వారి వద్దకు చేరుకున్నారు. అభిమానుల కోరిక మేరకు గబ్బర్ సింగ్ టీం ఇబ్బందులు పడకుండా వారితో ఫోటోలు దిగి అభిమానులను ఉత్సాహపరిచారు. అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాంబాబు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గడ్డమీది సంతోష్, రాజు, శ్రీశైలం లు వారితో కలిసి టీ తాగుతూ కాసేపు సరదాగా ముచ్చటించి అనంతరం అందరూ కలిసి ఫోటోలు దిగారు.

## కూనంనేని నేతృత్వంలో నిరుద్యోగుల వర వేదిక

* **కొత్తగూడెం క్లబ్లో నేడే మెగా జాబ్ మేళా**
* **తరలివస్తున్న 65కి పైగా కంపెనీలు**
* **హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి సంస్థ సౌజన్యంతో శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా ఆదివారం జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు వర వేదిక కానుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మేళాకు రిజిష్టేషన్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూర్ కోడ్ కూడా రూపొందించారు. ఈ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. తద్వారా నిరుద్యోగులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ సౌకర్యమే కాకుండా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకునేందుకు కొత్తగూడెం క్లబ్ వద్ద వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు తమ పేర్లను నమోదు చేసుకున్న వారు కూడా జాబ్ మేళాలో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ జాబ్ మేళాకు దిగ్గజ సాఫ్ట్వేర్, మోటార్ రంగ సంస్థలతో పాటు సుమారు 65కి పైగా కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తరలివస్తున్నాయి. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ప్రాంగణంలో పాస్ సౌకర్యం కల్పించారు. రిజిష్టేన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికీ పాస్ ఇవ్వనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనా వారికి అక్కడక్కడి జాయినింగ్ లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. కొత్తగూడెం లో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోకులకు వరంగా మారనుంది. సుమారు మూడు వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ కూనంనేని సాంబశిరావు నేతత్వంలో కార్యచరణ రూపొందించారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం సుమారు 5 వేల మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆదివారం నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది.ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాబ్ మేళాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై ప్రారంభిస్తారు. జాబ్ మేళాపై విస్తత ప్రచారంలో భాగంగా ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. జాబ్ మేళా కోసం కొత్తగూడెం క్లబ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సుమారు 60కి పైగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి కోసం సదుపాయాలు కల్పించారు. హైదరాబాద్ వంటి మహానగరాలకు ఉద్యోగాల వేట కోసం వెళ్లి కంపెనీల చుట్టూ తిరిగి అలిసిపోయే పని లేకుండా కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జరిగే ఈ మెగాజాబ్ మేళా ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని పలువురు అభిప్రాయవడుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజ్ తో కలిసి జాబ్‌మేళా ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## గోపూజ దిన చర్యలో ఓ భాగం కావాలి

* **తత్వం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు బంగారయ్య శర్మ...**
* **జోగిపేటలో ఘనంగా శ్రీ కృష్ణ గోశాల మూడో వార్షికోత్సవం...**



అందోలు, ప్రజాస్ఫూర్తి: హిందువులు గోమాతను పూజించడం దిన చర్యలో ఓ భాగం కావాలని, నిత్యం గోమాతను పూజిస్తే, సకల దేవతలను పూజించినట్లేనని తత్వం చారిటబుల్ ట్రస్టు, సువర్ణ భారతి గోశాల వ్యవస్థాపకులు పశర్లపాటి బంగారయ్య శర్మ అన్నారు. శనివారం జోగిపేటలోని శ్రీకృష్ణ గోశాల మూడవ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. గోశాల వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు అధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం వైదిక అగ్నిహోత్రం, పురోహితులు శీలాంకోట ప్రవీణ్ శర్మ చేతుల మీదుగా గోపూజ, గోదానము, గో కళ్యాణం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి అధ్యాత్మిక ప్రవచనములు చేపట్టారు. ఈ వార్షికోత్సవానికి వచ్చిన భక్తుల కోసం గోశాల నిర్వహకులు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు అధ్యాత్మిక భావనను పెంపోందించుకుని, మార్గాన్ని, సేవా మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. గోమాత సంరక్షణ కోరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. భక్తి భావంతో మానసీక ప్రశాంతత, సేవా ధృక్పథం పెరుగుతుందని ఆయన అన్నారు. జోగిపేట పట్టణంలో గోశాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వార్షికోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి, మాజీ ఎంపీపీ రామాగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్యతో పాటు ఇతరత్రా రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు, సేవా సంఘం నాయకులను కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు.

## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా ఈ–కిడ్స్ ఎస్ఎల్‌సి




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: నారాయణ పాఠశాల, నెహ్రూ నగర్‌లో ఈ-కిడ్స్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సి) శనివారం ఘనంగా నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు తమ తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమాదేవి జూమ్ ద్వారా ప్రదర్శనలను వీక్షిస్తూ మాట్లాడుతూ, “ఈ చిన్న చిన్న అడుగులు భవిష్యత్తు బంగారు కలలకు శ్రీకారం” అన్నారు.జీఎం గోపాలరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నేతృత్వ సమావేశం పిల్లల భవిష్యత్తుకు పటిష్ట పునాది వేస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం ఏజీఎం రాంకీ మాట్లాడుతూ ప్రీ-ప్రైమరీ స్థాయిలో ఇలాంటి సమావేశాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. ఆర్అండ్‌డి హెడ్ సంగీత మాట్లాడుతూ విద్యార్థులు తమ అభ్యాస అనుభవాలను తల్లిదండ్రులతో పంచుకోవడం బాధ్యతాభావం, అంకితభావానికి నిదర్శనం అన్నారు. ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించిన తల్లిదండ్రులు నారాయణ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి, కోఆర్డినేటర్ నీలిమ, ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ట్రైనర్ నరేష్, ఆర్ట్ క్రాఫ్ట్ యామిని, ఏవో వీర, పీఈటీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వదించిన ఇఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్

* **సంస్థాన్ నారాయణపురం, ప్రజాస్ఫూర్తి:**



సంస్థాన్ నారాయణపురం మండలం వాయిలపల్లి గ్రామం ఏఎల్ గార్డెన్స్ లో వంశీనాగమణిల వివాహం శనివారం జరిగింది. వివాహ వేడుకలకు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ముఖ్య అతిథిగా హాజరై, వధూవరులకు ఆశీర్వదించారు. జీవితంలో ఒకరికొకరు తోడుగా ఉంటూ, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మునుగోడు నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి కల్పన వంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న అశోక్ ను వధూవరుల కుటుంబ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## జగద్గిరిగుట్ట లో బీజేపీ విజయోత్సవ సంబురాలు




జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : శుక్రవారం జరిగిన ఎన్నికల ఫలితాల్లో బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్టలో కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్ మల్లారెడ్డి ముఖ్యఅతిదిగా హజరై ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా బిజెపి మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్ మల్లారెడ్డి గారు రావడం జరిగింది.. రాష్ట్ర మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సుధ , కార్పొరేటర్ రావుల శేషగిరి రావు , కేశవ్ యాదవ్, డివిజన్ లోని ముఖ్య నాయకులు సిద్ధిరాం రెడ్డి , పరశురాం , సిద్ధారెడ్డి, జగన్ , మేడ్చల్ జిల్లా స్పోక్స్ పర్సన్ మేకల సురేష్‌రెడ్డి , గండి రాజు యాదవ్, రమేశ్ యాదవ్, తమిళ్ కుమార్, రాజేందర్ రెడ్డి బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత

* **ఇ ఎల్ వి ఫౌండేషన్**



చండూర్, ప్రజాస్ఫూర్తి: చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో కలకొండ యాలాద్రి యాదమ్మ దంపతులిద్దరూ ఒకేసారి అనారోగ్యనికి గురయ్యారు. వారి వైద్యం ఖర్చుల కోసం వారికి ఉన్న భూమి, జీవనోపాధి కోసం ఉన్న మేకలు కూడా అమ్మి, లక్షలతో కూడిన వైద్యం చేయించిన దక్కని ప్రాణం చివరికి కలకొండ యాలాద్రి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలిసిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ చలించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటల్ బియ్యం తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు అందచేశారు. భవిష్యత్ లో మృతుని కుంటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నారపాక అంజి, ఆకుల రాములు, గుండెల శ్రవణ్, కలకొండ రాములు, సైదులు, భిక్షం జిల్లా పెద్దలు, మంగళంపల్లి శేఖర్, గుండెల యేసు, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ లో ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : భారతీయ వనవాసీల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు అయిన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లో ఘనంగా నిర్వహించారు. మహనీయులు బిర్సా ముండా చిత్రపటానికి పూలదండలు వేసి, పూలతో పూజించి, బిర్సా ముండా మార్గంలో పయనిస్తామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆంగ్లేయుల దుష్టపాలన నుండి భారతదేశాన్ని విముక్తం చేయడానికి పోరాటం చేసిన యోధులలో పేరెన్నిక కన్నవాడు బిర్సా ముండా అని కొనియాడారు. జీవించినది అతి కొద్ది కాలమైనా అనంతమైన చరిత్రను సృష్టించుకున్నాడని, పాతిక సంవత్సరాల వయసులోనే కీర్తిశేషులైనప్పటికీ, జనజాతి ప్రజల హృదయాల్లో "భగవాన్ బిర్సా ముండా"గా ఈనాటికీ జీవిస్తున్న చిరంజీవి ఆయన అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే వనవాసీల హక్కుల కోసం, బ్రిటిష్ ప్రభుత్వం లాక్కున్న వారి భూముల కోసం ప్రశ్నిస్తే పాఠశాల నుంచి బహిష్కరించగా, ఆ పాఠశాల ముందే నుదుట తిలకం దిద్దుకొని, జంధ్యం ధరించి, 'ఒక్క వనవాసీని కూడా క్రైస్తవమతంలోకి మారనివ్వ'నని ప్రతిజ్ఞ చేసిన జాతీయవాది బిర్సా ముండా' అని గుర్తు చేసుకున్నారు. తెల్లదొరలకు వ్యతిరేకంగా 'ఉల్ గులాన్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో 7,000 మంది పాల్గొన్నారు. ఇలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ముండా ఎప్పటికైనా తమకు ప్రమాదకారిగా మారతాడని భావించిన బ్రిటీష్ ప్రభుత్వం జూన్ 9, 1900వ సంవత్సరంలో విష ప్రయోగంతో బిర్సా ముండాను చంపేసి, మలేరియాతో మరణించాడని ప్రచారం చేసింది. జార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలోని వనవాసీలు ఇప్పటికీ ఆయనను భగవాన్ బిర్సా ముండాగా పూజిస్తున్నారు. డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చెన్నా రెడ్డి, రచ్చ చక్రధర్, రామారావు, జి ఆర్ కే మూర్తి, రామనారాయణ, సత్య కాటేపల్లి, బండి చంద్రశేఖర్, రంగనాథ్, సుధాకర్, ప్రభాకర్, మధుసూదన్, ఫణి, బాలాజీ నాయక్, వంశీ వర్ధన్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం పరిసర ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను తీర్చి దిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్లో ఆదివారం జరిగే మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఆండ్‌పి కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని, ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సింగరేణి ఎస్ఓ 2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం పర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం: కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో తమ కార్యకర్తపై జరిగిన దాడిని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. రహమత్‌నగర్‌లో తమ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోందని విమర్శించారు. తాము కూడా అనేక ఎన్నికల్లో గెలిచామని.. కానీ ఇలా దాడులు చేయలేదన్నారు. ''విజయ గర్వంతోనే కాంగ్రెస్ వాళ్లు శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి



కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. దాడికి హస్తం పార్టీ పూర్తిగా బాధ్యత వహించాలి. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో గెలిచారు. కాంగ్రెస్ గూండాయిజం కొనసాగితే ప్రజలే బుద్ధి చెబుతారు'' అని కేటీఆర్ హెచ్చరించారు. రహమత్ నగర్‌లో భారత రాష్ట్ర సమితి కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలపాలైన ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్.. కేసీఆర్‌తో కీలక భేటీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్కు వెళ్లారు. అక్కడ కేసీఆర్ తో కీలకంగా సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఓటమి, అందుకు గల కారణాలపై కేసీఆర్ తో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తాజాగా కేటీఆర్, హరీష్ రావులపై చేసిన విమర్శలను కూడా కేసీఆర్



దృష్టికి తీసుకెళ్లి, వాటిపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. కవిత చేసిన విమర్శలపై ఇంతవరకూ కేటీఆర్, హరీష్ రావు స్పందించలేదు. కేసీఆర్ తో భేటీ అనంతరం అయినా కేటీఆర్ ఈ విషయంపై స్పందిస్తారా అని బీఆర్ఎస్ నేతలు ఎదురుచూస్తున్నారు. అలాగే పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తలతో మంగళవారం (నవంబర్ 18) తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమావేశమై జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమికి గల కారణాలపై చర్చించనున్నారు. ఇక రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ దశలవారిగా పర్యటించనున్నట్లు కేటీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే.



## జూబ్లీహిల్స్ విజయం.. తెలంగాణ నేతలను అభినందించిన రాహుల్ గాంధీ

ఢిల్లీ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన తెలంగాణ నేతలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం దిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు రాహుల్ శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కష్టపడిన నాయకులను అభినందించారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విజయం గురించి రాష్ట్ర నేతలు రాహుల్‌కు వివరించారు.

## అటవీ అగ్ని ప్రమాదాల నియంత్రణకు స్థానికులకు శిక్షణ ఇవ్వండి : మంత్రి కొండా సురేఖ

రాష్ట్రవ్యాప్తంగా అటవీ అగ్నిప్రమాదాలను తగ్గించేందుకు స్థానికులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. అటవీ పరిరక్షణ కోసం ఎంతటి చర్యలైనా తీసుకోవడంలో వెనకడుగు వేయొద్దని అటవీ శాఖ ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శనివారం సచివాలయంలోని మంత్రిపేషిలో జరిగిన 'తెలంగాణ హరితనిధి' రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణతో పాటు ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసి విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో త్వరలోనే సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని ఆమె వెల్లడించారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలకు మరింత శాస్త్రీయ విధానాలు అందించాలని సూచించారు. హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చ జరగగా, నర్సరీల ఏర్పాటు, మొక్కల నాటకం, నీటి సరఫరా, మొక్కల సంరక్షణ, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ప్రణాళికల అమలు, పర్యవేక్షణ వంటి అంశాలను మంత్రి పరిశీలించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై కూడా సమీక్ష జరిగింది.

*** అటవీ సంరక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు..**

అడవుల్లో అగ్నిప్రమాదాలను అరికట్టడం అత్యవసరమని, అటవీ సంపదతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు ఇది అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఫైర్ కంట్రోల్ చర్యల్లో శాస్త్రీయ విధానాలు మరింతగా ప్రవేశపెట్టాలని, ప్రస్తుత వ్యవస్థలో ఏ ఇబ్బందులైనా ఎదురైతే వెంటనే మంత్రిత్వ శాఖకు తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు హరితనిధి కింద గంధపు చెక్క, వెదురు, టేకు, శాంటాలమ్ ఆల్బమ్ నర్సరీల అభివృద్ధి, 26



అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధినిర్వహణ, నాలుగు ఎకో టూరిజం ప్రాజెక్టుల పురోగతి, కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధి, హనుమకొండలో 24 గ్రీనరీ ప్రాజెక్టులు, సిబ్బంది సామర్థ్య శిక్షణలు, విద్యార్థుల కోసం వనదర్శిని కార్యక్రమం, నాగార్జునసాగర్ వన్యప్రాణి నిర్వహణ, నారాయణపేటలో బ్లాక్‌బక్ రెస్క్యూ పునరావాస కేంద్రం, వరంగల్ మేడారం సమ్మక్కసారక్క కారిడార్‌లో అవెన్యూ ప్లాంటేషన్, ములుగు జిల్లా మాస్ ట్రీ ఫాల్ వద్ద పునరుజ్జీవన కార్యక్రమాలు జరుగుతున్నట్లు వివరించారు.

## నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా.. వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దు: సజ్జనార్



హైదరాబాద్: తన పేరుతో సైబర్ నేరగాళ్లు నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ తెలిపారు. ఆపదలో ఉన్నానని.. డబ్బులు పంపాలని మోసపూరిత మెసేజ్‌లు పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఓ స్నేహితుడు నిజమని నమ్మి రూ.20 వేలు పంపి మోసపోయారని చెప్పారు. డబ్బులు పంపాలని వచ్చే మెసేజ్‌లను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద లింక్‌లు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ వస్తే బ్లాక్ చేయాలని సూచించారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 హెల్ప్‌లైన్ లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురైంది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుంటే.. ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ కనిపిస్తోంది. PDF ఫైల్స్‌కు బదులు.. BDG SLOT అనే బెట్టింగ్ సైట్ తెరుచుకుంటోంది. ఈవిషయంపై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## దేశ 'ఏరో ఇంజిన్ రాజధాని'గా తెలంగాణ

2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టం' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ స్ట్రాటెజిక్ డిఫెన్స్ హబ్ గా మార్చాయని వివరించారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్, ఐఎస్ బీ, ముంజాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం గచ్చిబౌలి లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ)లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్ & డిఫెన్స్



మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఏఅండ్ డీ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. గతేడాది దేశ రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రికార్డు స్థాయిలో రూ.1.5 లక్షల కోట్ల మార్కును దాటిందన్నారు. రక్షణ రంగ ఎగుమతుల్లో 12 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఈ రంగ పురోగతికి నిదర్శనమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కు పైగా 'ఏఅండ్ డీ' అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు, సుమారు 1500కు పైగా ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్' ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు.

# 1,20,000 గ్లైడ్ బాంబుల తయారీలో రష్యా: ఉక్రెయిన్ సంచలన ఆరోపణలు



మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య పరస్పర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 1,20,000 గ్లైడ్ బాంబులను తయారుచేయడానికి మాస్కో ప్రణాళికలు రచిస్తున్నట్లు ఉక్రెయిన్ సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి సంచలన ఆరోపణలు చేశారు. వీటిలో 500 కొత్త లాంగ్ రేంజ్ వెర్షన్ బాంబులు కూడా ఉన్నాయని.. ఈ ఏడాది చివరికి వాటి తయారీ పూర్తవుతుందన్నారు. ఇవి 12 కి.మీ.కు పైగా దూరాన ఉన్న లక్ష్యాలను చేరుకోగలవన్నారు. రష్యన్ దళాలు ప్రతిరోజూ ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై 200 నుంచి 250 వరకు గ్లైడ్ బాంబులతో దాడులు చేస్తున్నాయని సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి ఆరోపించారు. ప్రతిసారీ రష్యా తమ గ్లైడ్ బాంబుల పరిధిని పెంచుతుందన్నారు. 400 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేసే బాంబుల తయారీకి ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మాస్కో తయారుచేస్తున్న బాంబులతో ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని ఆందోళన వ్యక్తంచేశారు. వాటిని ఎదుర్కోవడానికి కీవ్ సేనలు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ అధికారి చేస్తున్న ఆరోపణలపై రష్యా స్పందించలేదు. కీవ్ పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలను ఖండించింది. 2022లో ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి దాడి తర్వాత రష్యా ఆయుధాల తయారీలో దూసుకెళ్తోంది. ఆయుధ ఉత్పత్తి భారీగా పెంచడంతో మాస్కోలో రక్షణ రంగానికి చెందిన కర్మాగారాలు 24 గంటలూ పని చేస్తున్నాయి. గత నెలలో రష్యా సైన్యం భారీస్థాయిలో 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ వాటిని స్వయంగా పర్యవేక్షించారు. ఆ సమయంలో అణుశక్తి ఆధారిత సబ్‌మెర్సిబుల్ డ్రోన్ 'పోసిడాన్', 'బురెవెస్ట్‌నిక్' క్షిపణులను విజయవంతంగా పరీక్షించినట్లు సైనిక ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ఆయన తెలిపారు.



## రాజకీయాల నుంచి వైదొలిగిన లాలూ కుమార్తె

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించగా.. ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అపజయాన్ని మూటగట్టుకుంది. ఈ సందర్భంగా ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణీ ఆచార్య చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. ''నేను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నాను నా కుటుంబంతో కూడా సంబంధాలు తెంచుకుంటున్నాను. సంజయ్ యాదవ్, రమీజ్ అలామ్ ఇచ్చిన సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకుంటున్నాను. అన్ని విమర్శలకు నేను బాధ్యత వహిస్తాను'' అని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రోహిణి.. బిహార్ మాజీ ముఖ్యమంత్రులు లాలూప్రసాద్, రబ్రీ దేవీల నాలుగో సంతానం. ఆమె వృత్తిరీత్యా వైద్యురాలు. లాలూ స్నేహితుడు, రిటైర్డ్ ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి అయిన రాయ్ రణవిజయ్‌సింగ్ కుమారుడు సమరేశ్ సింగ్‌ను ఆమె వివాహం చేసుకొని అమెరికాలో స్థిరపడ్డారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే రోహిణి రాజకీయ ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు విసురుతుంటారు. అనారోగ్యంతో బాధ పడుతున్న తండ్రికి తన కిడ్నీల్లో ఒకదానిని దానం చేసి తండ్రిపై తనకున్న ప్రేమను చాటుకొని విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. 2024లో తమ కుటుంబానికి కంచుకోట అయిన సరన్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

## ఎన్నికల్లో ఘోర పరాజయం.. తొలిసారి స్పందించిన ఆర్జేడీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ నేతృత్వంలోని రాష్ట్రీయ జనతాదళ్ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఫలితాలపై తొలిసారి ఆ పార్టీ స్పందించింది. ఒడుదొడుకులు ఎదురైనా ప్రజాసేవ కొనసాగుతూనే ఉంటుందని తెలిపింది. ''ప్రజాసేవ అనేది నిరంతర ప్రక్రియ, అది కొనసాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో ఒడుదొడుకులు సహజం. ఓటమితో విచారం, విజయంతో అహంకారం ఉండదు. ఆర్జేడీ పేదల పార్టీ. వారి మధ్య ఉంటూ.. వారి గొంతుకను వినిపిస్తూనే ఉంటుంది'' అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. ఇటీవల ఫలితాల్లో మహాగఠ్‌బంధన్ కేవలం 34 స్థానాలకే పరిమితం కాగా.. అందులో ఆర్జేడీ 25 సీట్లు మాత్రమే పొందగలిగింది.

**సమస్యంతా ఆర్జేడీవల్లే..**

మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీ చేసిన జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ఫలితాలపై స్పందిస్తూ.. ఆర్జేడీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆటవిక రాజ్యం తప్పదనే భయంతో తమకు మద్దతుగా నిలవాల్సిన వారిలో అనేక మంది ఎన్డీయే వైపు మొగ్గుచూపారని చెప్పింది. ఎర్రకోట వద్ద పేలుడు అనంతరం సీమాంచల్ ప్రాంతంలో ఓటర్లు ఓ వర్గం వైపు మళ్లారని తెలిపింది. సమస్యంతా ఆర్జేడీతోనేనని, కాంగ్రెస్ లేదా మహాగఠ్‌బంధన్‌లోని ఇతర పార్టీలది కాదని పేర్కొంది.



## 'నా పనైపోయింది అనుకున్నారు'.. నీతీశ్‌తో భేటీ అనంతరం పాసవాన్ కీలక వ్యాఖ్యలు

పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయంలో కీలక పాత్ర పోషించిన లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జేపీ రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాసవాన్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. 2020 నాటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూసి తన పనైపోయిందని చాలా మంది అనుకున్నారని అన్నారు. తాజా విజయం తనకు ఎంతో విలువైందని పేర్కొన్నారు. ఈరోజు సీఎం నీతీశ్ కుమార్ నివాసానికి వెళ్లిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించాం**

బిహార్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో తదుపరి చర్యలపై నీతీశ్‌తో చర్చించినట్లు పాసవాన్ వెల్లడించారు. ''చరిత్రాత్మక విజయం నేపథ్యంలో మా ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను అభినందించాం. ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించాం. ఎలాంటి వ్యూహాలు అనుసరించాలో



మాట్లాడాం. 2005లో మా పార్టీ ఒంటరిగా పోటీ చేసి 29 స్థానాల్లో గెలిచింది. ఆ తర్వాత ఇవే మాకు అత్యుత్తమ ఫలితాలు'' అని పాసవాన్ అన్నారు.

**మాపై ఎన్డీయేకు నమ్మకం**

ఎన్డీయే కూటమిలో ఎల్‌జేపీ, జేడీయూల పాత్రపై అనేక వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చేశారని పాసవాన్ అన్నారు. అయినప్పటికీ.. తామంతా కలిసికట్టుగా ఎన్నికలను ఎదుర్కొన్నామన్నారు. ''2024లో మాపై నమ్మకం ఉంచి ఎన్డీయే మాకు ఐదు ఎంపీ స్థానాలు కేటాయించింది. అన్నింట్లో విజయం సాధించాం. గతంలో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్న మాకు ఇప్పుడు మళ్లీ 29 సీట్లు కేటాయించింది. కావాలనే గెలవలేని స్థానాలను కేటాయించారని జేడీయూపై విమర్శలు గుప్పించారు. మా మధ్య విభేదాలు సృష్టించాలనే ప్రయత్నం చేశారు. కానీ, ఫలితాలు వాటన్నింటినీ తిప్పికొట్టాయి'' అని పాసవాన్ పేర్కొన్నారు.

**ఆర్‌జేడీ పనైపోయింది**

ఆర్‌జేడీ క్రమంగా తన ప్రాబల్యాన్ని కోల్పోతోందని పాసవాన్ అన్నారు. తాజా ఫలితాలతో అది స్పష్టమైందన్నారు. 90ల్లో నడిచిన వాళ్ల జంగల్‌రాజ్‌ను ప్రజలు తిప్పికొట్టారని పేర్కొన్నారు. 2015లో, 2020లో కొన్ని పరిస్థితులు అనుకూలించి వాళ్లు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు.

## రెబల్స్‌పై భాజపా చర్యలు.. కేంద్ర మాజీమంత్రిపై వేటు



బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపొందిన అనంతరం భాజపా తన దృష్టిని రాష్ట్రంలోని రెబల్స్‌పైకి మళ్లించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకుగానూ కేంద్ర మాజీ మంత్రి ఆర్కే సింగ్ సహా మరో ఇద్దరు నేతలను సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారంలోపు వివరణ ఇవ్వాలంటూ ముగ్గురు నేతలకు భాజపా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సదరు నేతలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడం వల్ల పలు చోట్ల భాజపాకు నష్టం వాటిల్లిందని.. పార్టీ దీనిని తీవ్రంగా పరిగణించిదని నోటీసులో పేర్కొంది. అందువల్లే శాసనమండలి సభ్యుడు అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్, కేంద్ర మాజీ మంత్రి ఆర్కే సింగ్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ఆర్కే సింగ్ గతంలో మాజీ దౌత్యవేత్తగా పనిచేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో హోం కార్యదర్శిగానూ విధులు నిర్వహించారు. 2013లో భాజపాలో చేరారు. 2014, 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రెండుసార్లు ఆరా నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2017లో మోదీ మంత్రివర్గంలో కేంద్ర విద్యుత్ మంత్రిగానూ పని చేశారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో బిహార్‌లోని ఆరా నియోజకవర్గం నుంచి పోటీ చేసి, ఓడిపోయినప్పటి నుంచి ఆర్కే సింగ్ భాజపా, కేంద్ర ప్రభుత్వంపై పలు విమర్శనాత్మక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ బిహార్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో పార్టీ నాయకత్వం ఈ చర్యలు తీసుకుంది.

## 27..30.. 95.. విజయాన్ని మార్చేశాయ్ బిహార్ ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని చోట్ల ప్రత్యర్థుల మధ్య విజయం చివరి వరకూ దోబూచులాడింది. చాలా తక్కువ మెజార్టీతో కొంతమంది అభ్యర్థులు విజయం సాధించారు. మూడు స్థానాల్లో అయితే, మెజార్టీ కేవలం 100లోపే ఉండటం గమనార్హం. అవేంటో చూద్దాం..

*** ఒకే ఒక్క సీటు.. అదీనూ 30 ఓట్ల తేడాతో..**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక్క సీటు సాధించి.. బహుజన్ సమాజ్ పార్టీ ఖాతా తెరిచింది. ఆ గెలుపు కూడా కేవలం 30 ఓట్ల తేడాతో దక్కడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఎన్నికల్లో 243 సీట్లకు గాను 192 స్థానాల్లో మాయావతి పార్టీ బరిలోకి దిగింది. ఒకేఒక్క సీటు మాత్రమే ఈ పార్టీ దక్కించుకోగలిగింది. ఆ పార్టీకి చెందిన సతీశ్ కుమార్ యాదవ్ రామ్‌గఢ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. కౌంటింగ్‌లో ఆద్యంతం ఉత్కంఠ నెలకొంది. అర్ధరాత్రి తర్వాత వెలువడిన ఫలితాల్లో సతీశ్ అతి తక్కువ మెజార్టీతో విజేతగా నిలిచారు. ఈ ఎన్నికల్లో ఆయనకు 72,689 ఓట్లు రాగా.. సమీప భాజపా అభ్యర్థి అశోక్‌కుమార్ సింగ్‌కు 72,659 ఓట్లు దక్కాయి.

*** 27 ఓట్ల తేడాతో..**

భోజ్‌పుర్ జిల్లాలోని సందేశ్ అసెంబ్లీ



నియోజకవర్గంలో జేడీయూ, ఆర్జేడీ అభ్యర్థుల మధ్య విజయం చాలాసేపటివరకు ఊగిసలాడింది. చివరకు జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా తన సమీప ఆర్జేడీ ప్రత్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల తేడాతో గెలుపొందారు.

*** తక్కువ ఓట్ల తేడాతో మరిన్ని విజయాలు**

అర్రాలోని అగియాన్ ప్రాంతంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్‌కు చెందిన శివప్రకాశ్ రంజన్, భాజపా అభ్యర్థి మహేష్ పాస్వాన్ చేతిలో 95 ఓట్ల తేడాతో ఓడిపోయారు. నబీనగర్ అసెంబ్లీ స్థానంలో జేడీయూ పార్టీకి చెందిన చేతన్ ఆనంద్, ఆర్జేడీ అభ్యర్థి ఆమోద్‌కుమార్ సింగ్‌ను 112 ఓట్ల తేడాతో ఓడించారు. భాజపా ప్రత్యర్థి పవన్‌కుమార్ జైస్వాల్ ఓడించి ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ రెహమాన్ ఢాకా స్థానాన్ని సొంతం చేసుకున్నారు. వీరి మధ్య వ్యత్యాసం 178 ఓట్లు మాత్రమే. ఫోర్బ్స్‌గంజ్ అసెంబ్లీ నుంచి భాజపా తరపున బరిలోకి దిగిన విద్యాసాగర్ ఓటమి పాలయ్యారు. ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిశ్వాన్ 221 ఓట్లతో విజయం సాధించారు.

## ఎర్రకోట పేలుడులో.. 2 కిలోల అమ్మోనియం నైట్రేట్..!

దిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుడు దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ముమ్మర దర్యాప్తు జరుగుతోంది. ఆ పేలుడులో రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్‌ను వాడినట్లు దర్యాప్తుతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అప్పుడు కారు నడుపుతోన్న ఉమర్ నబీ బాంబు తయారీలో నిపుణుడని పేర్కొన్నాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఇప్పటివరకు లభించిన 52కు పైగా పేలుడు పదార్థాల నమూనాలను ఫోరెన్సిక్ బృందం పరిశీలించింది. అమ్మోనియం నైట్రేట్, పెట్రోలియం, ఇతర పదార్థాలతో నబీ పేలుడు పదార్థాలను తయారుచేసి ఉండొచ్చని



తెలుస్తోంది. అలాంటివాటిని 5 నుంచి 10 నిమిషాల్లో తయారుచేయొచ్చని ఫోరెన్సిక్ వర్గాలు వెల్లడించాయి. పేలుడు జరగడానికి ముందు దగ్గర్లోని పార్కింగ్ ప్రాంతం వద్ద నబీ మూడు గంటల పాటు ఎందుకు వేచి ఉన్నాడనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## 96 లక్షల మంది ఫాలోవర్లు.. 50వేల ఓట్ల తేడాతో యూట్యూబర్ ఓటమి

బిహార్ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రముఖ యూట్యూబర్ మనీశ్ కశ్యప్ పరాజయం పాలయ్యారు. చన్‌పటియా నియోజకవర్గంలో జన్‌సురాజ్ అభ్యర్థిగా పోటీ చేసిన మనీశ్.. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో 50వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమిని చవిచూశారు. సోషల్ మీడియాలో పాపులారిటీ, 96 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ అనుభవజ్ఞులైన రాజకీయ ప్రత్యర్థులను ఆయన అధిగమించలేకపోయారు. బిహార్ ఎన్నికల్లో చన్‌పటియా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ రంజన్ భాజపా అభ్యర్థి ఉమాకాంత్ సింగ్‌పై 37,000 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ స్థానం నుంచి పోటీ చేసిన 34 ఏళ్ల యూట్యూబర్ మనీశ్ కశ్యప్ 50 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. బిహార్‌కు చెందిన ఈయన యూట్యూబర్‌గా సోషల్ మీడియాలో పాపులారిటీని సంపాదించుకున్నారు. తమిళనాట బిహార్ వలస కూలీలపై దాడులు జరుగుతున్నాయంటూ 2023లో వీడియోలను రూపొందించడంతో మనీశ్ అప్పట్లో వార్తల్లో నిలిచారు. వలస కూలీలపై తమిళనాడులోని ప్రజలు దాడులు చేసి చంపుతున్నారంటూ మనీశ్ రూపొందించిన పలు వీడియోలు 2023లో కలకలం సృష్టించడంతో తమిళనాడు, బిహార్ పోలీసులు విచారణ చేపట్టారు.

# వేల సంఖ్యలో గ్రాండ్ విటారా కార్లను వెనక్కి పిలిపించిన మారుతి సుజుకి...

**మారుతి సుజుకి నుంచి 39,506 గ్రాండ్ విటారా కార్ల రీకాల్**

**ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్‌లో లోపం ఉన్నట్లు గుర్తింపు**

**డిసెంబర్ 2024 నుంచి ఏప్రిల్ 2025 మధ్య తయారైన వాహనాల్లో సమస్య**

**లోపమున్న స్పీడోమీటర్ అసెంబ్లీని ఉచితంగా మార్చనున్న కంపెనీ**




**న్యూఢిల్లీ:** దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తన ప్రముఖ మోడల్ గ్రాండ్ విటారాకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్‌లో లోపం కారణంగా 39,506 గ్రాండ్ విటారా యూనిట్లను రీకాల్ చేస్తున్నట్లు వెల్లడించింది. 2024 డిసెంబర్ 9 నుంచి 2025 ఏప్రిల్ 29 మధ్య తయారైన వాహనాల్లో ఈ సమస్యను గుర్తించినట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ వాహనాల్లోని ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్, వార్నింగ్ లైట్ ఇంధన స్థాయిని సరిగ్గా చూపించకపోవచ్చని తెలిపింది. సమస్య ఉన్న స్పీడోమీటర్ అసెంబ్లీని ఉచితంగా తనిఖీ చేసి, అవసరమైతే మార్చి ఇస్తామని స్పష్టం చేసింది. ప్రభావిత వాహన యజమానులను మారుతి అధీకృత డీలర్ వర్క్‌షాప్‌లు సంప్రదిస్తాయని కంపెనీ వివరించింది. మరోవైపు అమ్మకాల్లో మారుతి సుజుకి దూకుడు ప్రదర్శిస్తోంది. గత అక్టోబర్‌లో మొత్తం 2,20,894 యూనిట్లను విక్రయించి, అంతకుముందు ఏడాదితో పోలిస్తే 7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇదే సమయంలో దేశీయ అమ్మకాలు 1,80,675 యూనిట్లకు చేరి ఆల్-టైమ్ రికార్డు సృష్టించాయి. ఇటీవలే దేశీయ మార్కెట్లో 3 కోట్ల కార్ల అమ్మకాల మైలురాయిని దాటిన మారుతి, సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 3,349 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

# ఫాస్టాగ్‌లేని వాహనదారులకు గుడ్‌న్యూస్..

**ఇలా చేస్తే ఇకపై రెండింతలు చెల్లించాల్సిన అవసరం లేదు..**




**న్యూఢిల్లీ:** లేకుండా జాతీయ రహదారుల పై ప్రయాణించే వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్‌లేనివారికి టోల్ ప్లాజాల వద్ద విధిస్తున్న రెట్టింపు ఛార్జీ ల నిబంధనను సడలించింది. ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధన నేటి నుంచి అమల్లోకి వచ్చింది. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ఫాస్టాగ్ తప్పనిసరిగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఫాస్టాగ్ లేనివారు టోల్ రుసుముకు రెండింతలు చెస్తున్నారు. నగదు రూపంలో అయినా యూపీఐ ద్వారా చెల్లించినా ఇదే నిబంధన వర్తిస్తోంది. నేషనల్ హైవేలపై టోల్ ఫీజుగా రూ.100 చెల్లించాల్సి ఉంటే.. రూ.200 వరకూ వసూలు చేసే వారు. అయితే, ఆ నిబంధనలను కేంద్రం తాజాగా సడలించింది. తాజా నిబంధనల ప్రకారం.. ఫాస్టాగ్‌లేని వాహనదారులు యూపీఐ ద్వారా టోల్ ఛార్జీ చెల్లిస్తే 25 శాతం అదనంగా చెల్లిస్తే సరిపోతుంది. రూ.100కు 25 శాతం అదనంగా అంటే రూ.125 చెల్లించి వెళ్లొచ్చు. నగదు రూపంలో చెల్లిస్తే మాత్రం రెట్టింపు ఛార్జీ కట్టాల్సిందే. డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్.. ఆయన తర్వాత సీఈవో ఎవరు..?



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ.. కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే.. జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదు.




# జడేజా జోరుతో సఫారీలు డీలా..




**ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టెస్టులో భారత్ పట్టుబిగించింది.**

**కోల్‌కతా** ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(4-29) స్పిన్ మ్యాజిక్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లు తోకముడవగా మ్యాచ్ టీమిండియా గుప్పిట్లోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యమే వచ్చినా.. స్పిన్ ద్వయం కుల్దీప్, జడ్డూలు తిప్పేయడంతో రెండో ఇన్నిగ్స్‌లోనూ పర్యాటక జట్టు ఆలౌట్ ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేయగా కెప్టెన్ తెంబ బవుమా(29 నాటౌట్) పోరాడుతున్నాడు. రెండోరోజు మ్యాచ్‌ను శాసించిన భారత్ మూడో రోజే జయభేరి మోగించడం ఖాయం. సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు గెలుపు వాకిట నిలిచింది. ఈడెన్ గార్డెన్స్‌లో స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో..

బౌలర్ల జోరుతో టీమిండియా పట్టుబిగించింది. ఓవర్ నైట్ స్కోర్ 37/1తో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌ను.. లెగ్ స్పిన్నర్ హర్మాన్(4-30) దెబ్బకొట్టాడు. అతడి విజృంభణతో ప్రధాన ఆటగాళ్లు పెవిలియన్ చేరగా.. దక్షిణాఫ్రికాకు 30 పరుగుల ఆధిక్యం లభించింది. దాంతో.. రెండో ఇన్నింగ్స్‌లో గొప్పగా ఆడి మ్యాచ్‌లో నిలవాలనుకున్న సఫారీలకు రవీంద్ర జడేజా(4-29) దిమ్మదిరిగే షాకిచ్చాడు. అతడికి చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్(2-12) కూడా తోడవ్వగా పర్యాటక జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి.

# హేజిల్‌వుడ్‌కు గాయం..



**టెస్టుకు ఆల్‌రౌండర్‌కు పిలుపు..!**

**సిడ్నీ** యాషెస్ సిరీస్‌కు ముందే ఆస్ట్రేలియా కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. పేస్ దళంలోని ఒక్కొక్కరు గాయాలతో జట్టుకు దూరమవు తున్నారు. గాయం నుంచి కోలుకుం టున్న కెప్టెన్ ప్యాట్ కమిన్స్ పెర్త్ టెస్టుకు దూరమవ్వగా.. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ సైతం గాయపడ్డాడు. కాలి నొప్పితో బాధ పడుతున్న హేజిల్‌వుడ్‌కు స్కానింగ్ పరీక్షల అనంతరం తొడ కండరాలతో ఇబ్బందిపడు తున్నట్టు గుర్తించారు. దాంతో.. వైద్యులు అతడికి విశ్రాంతి సూచించారు.

# టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మెన్‌గా రిషబ్ పంత్..!

**వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మను వెనక్కి నెట్టి..!**



**కోల్‌కతా** భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న కోల్‌కతాలో టెస్ట్‌లో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఓ మైల్‌స్టోన్ చేరుకున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్స్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పంత్ 24 బంతుల్లో 27 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఇందులో పంత్ రెండు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. దాంతో టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా ఘనత సాధించాడు. పంత్ 83 టెస్ట్ ఇన్నింగ్స్‌లో 92 సిక్సర్లు బాదాడు. మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 180 ఇన్నింగ్స్‌లలో 91 సిక్సర్లు కొట్టాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 116 ఇన్నింగ్స్‌లలో 88 సిక్సర్లు బాది మూడో స్థానంలో ఉన్నాడు. అలాగే, 130 ఇన్నింగ్స్‌లో 80, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ144 ఇన్నింగ్స్‌లో 78 సిక్సర్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

ఇదిలా ఉండగా.. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 189 పరుగులు చేసి దక్షిణాఫ్రికా కంటే 30 పరుగుల స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సమయంలో గాయం కావడంతో రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. భారత తొలి ఇన్నింగ్స్ తొమ్మిది వికెట్ల వద్ద ముగిసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులు చేసింది. భారత్ తరఫున కెఎల్ రాహుల్ 39 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, వాషింగ్టన్ సుందర్ 29 పరుగులు చేశాడు. రాహుల్, వాషింగ్టన్ రెండో వికెట్‌కు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. రిషబ్ పంత్ (27), రవీంద్ర జడేజా (27), అక్షర్ పటేల్ (14), ధ్రువ్ జురెల్ (14), యశస్వి జైస్వాల్ (12), కుల్దీప్ యాదవ్ (1), మహ్మద్ సిరాజ్ (1) పరుగులు చేయగా.. బుమ్రా ఒక పరుగు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్ సైమన్ హార్మర్ నాలుగు వికెట్లు, మార్కో జాన్సెన్ మూడు వికెట్లు దక్కగా.. కేశవ్ మహారాజ్, కార్బిన్ బాష్ తలా ఒక్కో వికెట్ తీశారు.

# రస్సెల్, పథిరన, డికాక్ వేలంలోకి.. పది ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా ఇదే..!

**ముంబయి:** ఐపీఎల్ పందొమ్మిదో సీజన్ రీటెన్షన్‌లో స్టార్ ఆటగాళ్లకు షాక్ తగిలింది. జట్టుకు భారంగా మారిన పలువురు మ్యాచ్ విన్నర్లను ఫ్రాంచైజీలు మొహమాటం లేకుండా వదిలేశాయి. బిగ్ హిట్టర్లు, పేసర్లను రిలీజ్ చేసిన పది జట్లు వేలంలో కొత్తవాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నాయి. కొన్నాళ్లుగా నమ్మకంగా ఆడుతున్న ఆంద్రూ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్‌ను కోల్‌కతా వద్దనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 11 మందిని పక్కన పెట్టేసింది. వీరిలో యువ పేసర్ క్వింటన్ మథీశ పథిరన ఒకడు. ఊహగానాలకు తెరదించుతూ విల్ జాక్స్ ను ముంబై ఇండియన్స్ అట్టిపెట్టుకుంది. ప్రస్తుతం ఏ ఫ్రాంచైజీ ఎవరిని పంపించేసింది? ఎవరి వద్ద ఎన్ని కోట్ల పర్స్ ఉంది? అనే విషయాలు మీకోసం..ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రేడింగ్ డీల్స్, ఆటగాళ్ల రీటెన్షన్ మునుపెన్నడూ లేనంత ఆసక్తి రేపుతోంది. కొన్ని సీజన్లుగా జట్టులో భాగమైన కీలక ఆటగాళ్లను రిలీజ్ చేశాయి ఫ్రాంచైజీలు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్‌ను అట్టిపెట్టుకుంది. కానీ, స్పిన్నర్లు ఆడం జంపా, రాహుల్ చాహర్‌లను ఆరెంజ్ ఆర్మీ రిలీజ్ చేసింది. వేలానికి ముందే ట్రేడింగ్‌లో శార్దూల్ ఠాకూర్ ను లక్నో నుంచి రూ.2 కోట్లకు కొన్న ముంబై.. గుజరాత్ నుంచి రూ.2.6కోట్లకు షెర్ఫానే రూథర్‌ఫోర్డును దక్కించుకుంది. విల్ జాక్స్‌ను రీటైన్ చేసుకున్న ముంబై నలుగురు విదేశీ క్రికెటర్లను సాగనంపింది. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీ వద్ద రూ.2.75 కోట్లు ఉన్నాయంతే.



MOVIE TIME




# బలవంతంగా సీన్స్ చేయించారు

టాకీస్: టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహరాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. "నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. 'ఇది ట్రెండ్‌శ్రా % ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది' అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి కెరీర్‌కి ఇబ్బంద కలుగుతుందని భయపెట్టారు. ఆ సమయంలో ఎంతో మానసిక ఒత్తిడి అనుభవించా. సినిమా ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా రావడంతో నా పేరు చెడిపోతుందేమోననిచాలా టెన్షన్ పడ్డా".అయితే కెరీర్ గురించి ఆలోచించుకుని నేను ఆ సీన్ చేయాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉండగా ఆ హీరో నా కంఫర్ట్‌ని ఆలోచించుకుని తానే ఆ సీన చేయనని చెప్పేశాడు. అసలు తాను అలా చెబుతాడని నేను అనుకోలేదు. అతడి మాటతో నేను ఊపిరి పీల్చుకున్నాను. హీరో ఆ నిర్ణయం తీసుకోకపోతే నేను బలవంతంగా అయినా ఆ సీన్ చేయాల్సి వచ్చేది" అని చాందిని భావోద్వేగంతో చెప్పింది. ఆ అనుభవం తర్వాత తాను ఏ సినిమా చేయడానికైనా ముందు ప్రతి సీన్ గురించి వివరంగా అడుగుతానని, షూటింగ్ సమయంలో సీన్ మార్చి చెబితే నో చెప్పేస్తానని వెల్లడించింది. ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌ని చూస్తారు. కేవలం కిస్ సీన్లు, రొమాన్స్ సీన్లు ఉంటేనే సినిమా హిట్ అవుతుంది అనుకోవడం కరెక్ట్ కాదు' అని చాందిని స్టేట్‌మెంట్ ఇచ్చింది. చాందిని కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# త్రిశూలంతో మహేశ్ బాబు స్వారీ..

## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న వారణాసి టైటిల్ గ్లింప్స్

టాకీస్: తెలుగుతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29. శనివారం రామోజీఫిలిం సిటీలో ఏర్పాటు చేసిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో టైటిల్ లాంచ్ చేశారు. ఈ చిత్రానికి అంతా అనుకున్నట్టుగా వారణాసి టైటిల్‌ను ఫైనల్ చేశారు. ఈ చిత్రానికి ముందుగా వచ్చిన కథనాల ప్రకారం వారణాసి టైటిల్‌ను ఫిక్స్ చేశారు. మహేశ్ బాబు త్రిశూలాన్ని చేతపట్టుకుని ఎద్దు (నంది)పై స్వారీ చేస్తున్న విజువల్స్‌తో వారణాసి టైటిల్‌ను అనౌన్స్ చేసింది జక్కన్న టీం. ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆధ్మాత్మిక ప్రదేశం వారణాసినే టైటిల్‌గా పెట్టి సినిమాపై అంచనాలు అమాంతం



పెంచేస్తున్నాడు ఎస్ఎస్ రాజమౌళి. బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయడం గ్యారంటీ అని మహేశ్ బాబు గ్రాండ్ ఎంట్రీ చెప్పకనే చెబుతోంది. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్విరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్

**టాకీస్:** ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉ



ంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.

# కిరణ్ అబ్బవరం కే-ర్యాంప్ ఓటీటీలోకి వచ్చేసింది..

**టాకీస్:** ఇటీవలే కే-ర్యాంప్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ జైన్స్ నాని తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 18న థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ మూవీ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు కిరణ్ అబ్బవరం.

కాగా థియేటర్లలో మిస్సయిన వారి కోసం ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం ఇక డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ వచ్చేసింది. కే ర్యాంప్ ప్రస్తుతం పాపులర్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఈ చిత్రం ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటునేది చూడాలి.

కే ర్యాంప్‌లో యుక్తి తరేజా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా..సాయికుమార్, నరేశ్ వి.కె., కామ్నా జెఠ్మలానీ, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో నటించారు. కే-ర్యాంప్ సినిమాను హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్స్‌పై రాజేశ్ దండా, శివ బొమ్మక్కు నిర్మించారు.




# స్కూల్ డ్రెస్‌లో టాలీవుడ్ కమెడియన్స్..

## 'ఫ్లైయింగ్ కలర్స్' గ్రూప్ ఫోటో వైరల్

**టాకీస్:** సినీ పరిశ్రమలో నటీనటుల మధ్య ఉన్న స్నేహబంధాలు ప్రత్యేకమైనవి. కొంతమంది సెలబ్రిటీలు గ్రూపులుగా ఏర్పడి తరచూ కలిసి పార్టీలు, ట్రిప్‌లు అంటూ ఎంజాయ్ చేస్తుంటారు. అలాంటి గ్రూపులలో టాలీవుడ్ కమెడియన్స్ ఏర్పాటు చేసుకున్న 'ఫ్లైయింగ్ కలర్స్' గ్రూప్ ఒకటి. ఈ గ్రూప్‌లోని సభ్యులు ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా రెడీ అయి గ్రూప్ ఫోటోలతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంటారు. ఈ సారి నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా వీరు చేసిన ఫన్ ఫోటోషూట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది.

ఈ గ్రూప్‌కు చెందిన కమెడియన్స్ అందరూ కలిసి స్కూల్ డ్రెస్ లో చిన్నపిల్లల మాదిరి కనిపించి సందడి చేశారు. వైట్ షర్ట్, టై, నిక్కర్ ధరించి చిన్నపిల్లల్లా రెడీ అయ్యారు. ఈ యూనిఫామ్‌లో అందరు పోజులిస్తూ దిగిన ఫోటోను కమెడియన్ ధనరాజ్ సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది క్షణాల్లో వైరల్ అయింది. ఫోటోలో నవీన్ నేని, ధనరాజ్, సప్తగిరి, నందు, సత్య, వేణు,వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, చిత్రం శ్రీను, సత్యం రాజేష్, రఘు ఉన్నారు. ఈసారి గ్రూప్‌లోని మరో ప్రముఖ నటుడు ప్రవీణ్ మాత్రం కనిపించలేదు. 'ఫ్లైయింగ్ కలర్స్' పేరుతో ఏర్పడిన ఈ గ్రూప్ తరచూ కలిసి పార్టీలు, గెట్-టు గెదర్స్ అంటూ సందడి చేస్తూ ప్రేక్షకులకు తమ ఆఫ్-స్క్రీన్ బాండింగ్



చూపిస్తుంటారు. సినిమాల్లో అద్భుతమైన కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే వీరు, రియల్ లైఫ్‌లో కూడా ఇలా కలిసి ఫన్ చేస్తూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. చిల్డ్రన్స్ డే రోజు ఇలా స్కూల్ కిడ్స్‌లా రెడీ కావడం చూసి అభిమానులు ఫోటోలపై ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి, టాలీవుడ్ కమెడియన్స్ స్కూల్ యూనిఫామ్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో టాప్ ట్రెండ్‌గా మారింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.